ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

**బుధవారం, ఫిబ్రవరి 23, 2011**

**పద్నాల్గవ సమావేశము, సంపుటము I , నంబరు. 4**

**వికృతి నామ సం. మాఘ బ. 6**

**WEDNESDAY, THE 23RD FEBRUARY, 2011**

**FOURTEENTH SESSION, VOLUME I, NO. 4**

**4 PHALGUN, 1932 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

### ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీఛైర్మన్** | ః | శ్రీ మహ మ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ మార్షల్** | ః | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పోరంకి శివదీక్ష |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## బుధవారం, ఫిబ్రవరి 23, 2011

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
   విషయం : శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ సభా హక్కుల ఉల్లంఘన క్రింద పిటీషన్ సమర్పణ.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు.

4. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

5. 2011–12 వార్షిక బడ్జెట్ సమర్పణ.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**
**2011, ఫిబ్రవరి 23వ తేది, బుధవారం**
**పధ్నాల్గవ సమావేశపు నాలుగవ రోజు**
**(సభ ఉదయం 10.00 గంటలకు 'వందేమాతరం' గీతాలాపనతో ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

MR. CHAIRMAN : Now the Question Hour.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, సార్ ఒక చిన్న సబ్‌మిషన్...

మిస్టర్ ఛైర్మన్ : బ్రీఫ్‌గా చెప్పండి...

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ( వరంగల్, ఖమ్మం, నల్గొండ ) : నిన్న ఛలో అసెంబ్లీ ధర్నా నిర్వహిస్తున్న సందర్భంగా నన్ను పోలీసులు అరెస్ట్ చేసి ఫలక్‌నామా పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్ళారు. అయితే, నాకు మధ్యాహ్నం హౌస్ సాయంత్రం ఉందని తెలిసిన తరువాత, హౌస్‌కు రావడానికి నన్ను ఫెసిలిటేట్ చేయమని మన సెక్రటరీగారికి ఫోన్ చేసి చెప్పాను. అక్కడ పోలీసుల నుంచి రెస్పాన్స్ రాకపోతే, అకుల్ సబర్వాల్ అనే డిసిపికి ఫోన్ చేసి చెప్పారు, I want to attend the house అని. ఆయన నాకు ఏం చెప్పారంటే, don't teach me the Act. Whether it will come under the Breach of Privilege or not? ..... తమరు దీనిపై ఎగ్జామిన్ చేసి, మా హక్కులను పరిరక్షించాలి. సాయంత్రం నాలుగు గంటలవరకూ పోలీసుల నుంచి ఎటువంటి రెస్పాన్స్ లేకపోవడం వలన నేను తమరి దృష్టికి తీసుకువచ్చాను. బహుశా మీరు ఇంటర్‌ఫియర్ అయి ఉండడం వలన, నన్ను సాయంత్రం 6.15కు ఓల్డ్ సిటీలో వదిలిపెట్టారు. అందువలన నేను సభకు రాలేకపోయాను. దీనిని మీరు సభ్యుడి సభా హక్కుల ఉల్లంఘన క్రింద...

మిస్టర్ ఛైర్మన్ : మీరు దీనిని ఒక పేపర్ మీద వ్రాసి ఇవ్వండి...

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : నేను ఇస్తాను సార్, దయచేసి అకుల్ సబర్వాల్ అనే డిసిపిని Don't teach me act అన్నందుకు నాకు ఆ యాక్టు చెప్పవద్దు అన్నందుకు... నేను డిప్యూటీ ఛైర్మన్ మహమ్మద్ జానీ గారికి కూడా చెప్పాను, అయినా నన్ను సాయంత్రం 5.00 గంటలకు కూడా వదిలి పెట్టలేదు. ఒక సభ్యుడు ఎప్పుడైతే తన ఇంటెన్షన్ చెబుతాడో, పోలీసులు ఒక వేళ నేను నేరం చేసినా సరే ....

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఇంతవరకు పిటీషన్ తయారు చేసి ఇవ్వలేదు.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : నేను మీకు డైరెక్ట్ ఫోన్ చేసి చెప్పాను, ఇంకా పిటీషన్ ఏం ఉంటుంది సార్, నేను పోలీస్ స్టేషన్‌లో ఉన్నాను. How can DCP says that....

శ్రీ బి. వెంకటేశ్వర్లు : (హైదరాబాద్) డిసిపి ఆ విధంగా అనడం ఏమిటి? రెండు గంటల నుంచి అందరికీ ఫోన్లు చేస్తూనే ఉన్నారు...

(అంతరాయం)

MR. CHAIRMAN : Mr. Dileep i contracted .....

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) శాసన సభ్యులను ఆదుకునేందుకు మీరు కాకపోతే ఎవరు వస్తారు...

మిస్టర్ ఛైర్మన్ : మీకు తెలుసా... i will telephone.... నాకు వచ్చిన వెంటనే నేను కాంటాక్ట్ చేశాను...

శ్రీ బి. వెంకటేశ్వర్లు: సాయంత్రం 6.15 గంటలకు వదిలితే హౌస్‌కు ఎప్పుడు వస్తారు...

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : సార్, ఫలక్ నామా నుంచి నేను రాలేను కదా.

శ్రీమతి పుల్లా పద్మావతి (వరంగల్) : ఒక శాసన మండలి సభ్యునికి రక్షణ లేకపోతే...

మిస్టర్ ఛైర్మన్ : దిలీప్ గారు, మీరు ఒక కాగితం మీద వ్రాసి ఇవ్వండి, నేను చూసుకుంటాను. దీనిని ప్రివిలేజ్ మోషన్ అన్నారు... Come...

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : సుధాకర్ రెడ్డి గారు I got the call....

మహమ్మద్ జానీ ( గుంటూరు) : సార్, దిలీప్ ఫోన్ చేస్తే, నేను పోలీసులకు ఫోన్ చేసి చెప్పాను, ఆయనను వదిలిపెట్టండి, సభ ఉందని చెప్పాను....

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : సార్, కానీ నన్ను సాయంత్రం 6.15కు వదిలిపెట్టారు...

MR. CHAIRMAN : That's why...

శ్రీ బి. మోహన్‌రెడ్డి : (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) సార్, శాసన మండలి సభ్యులకు బయట గౌరవం లేకుండా పోతోంది, చాలా వ్యత్యాసం చూపిస్తున్నారు. అదే అసెంబ్లీ ఎం.ఎల్.ఏ.ను అరెస్టు చేసి సెక్రటరీకి ఫోన్ చేసి చెబితే... మా లీడర్ వై.ఎస్. వివేకానందరెడ్డి గారికి మొరపెట్టుకుంటున్నాము, ఒక ఎం.ఎల్.సి.కి సభ నడుస్తున్నప్పుడు ఈ విధంగా జరిగితే ఎలా.....

(అంతరాయం)

శ్రీ బి. వెంకటేశ్వర్లు : సార్, స్వయంగా మీకు ఫోన్ చేసి, డిప్యూటీ ఛైర్మన్‌గారికి ఫోన్ చేసి, అందరికి ఫోన్లు చేసి చెప్పినా, సభ జరుగుతోందని చెప్పినా, సభ్యులు సభకు హాజరవ్వాలని మొరపెట్టుకున్నా, విడిచిపెట్టకుండా, don't ... అంటే సభ్యులకు అవమానంగా ఉండదా?

(అంతరాయం)

శ్రీ వై.ఎస్. వివేకానందరెడ్డి (కడప) : గౌరవ సభ్యులు వ్యక్తపరచిన breach of privileges క్రింద దయచేసి అడ్మిట్ చేసుకోండి. I think ......... అది పోలీస్ ఎక్సెసెస్ అన్పిస్తోంది. దయచేసి, సభ్యులు చెప్పిన విషయాన్ని ప్రివిలేజ్ క్రింద పరిగణించండి.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : (ఖమ్మం) సార్, దీనిని ప్రివిలేజ్ మోషన్ క్రింద కన్సిడర్ చేయండి...

MR. CHAIRMAN : That is enough...

Sri Kapilavai Dilip Kumar : Thank you sir...

## ప్రకాశం జిల్లాలోని బి.సి. హాస్టల్స్ నాసిరకం నిర్మాణం

ప్రశ్న నెం.5320 (31)
సర్వశ్రీ దాచూరి రామిరెడ్డి, బాలసుబ్రమణ్యం విటపు, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయజేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) ప్రకాశం జిల్లాలోని అనేక వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టళ్ళ భవనాల నిర్మాణాన్ని నాసిరకపు నిర్మాణం మూలంగా నిలిపి వేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, వాటికి సంబంధించిన వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ బసవరాజు సారయ్య)

(అ) లేదండీ.
కందుకూరు బిసి బాలికల హాస్టల్ భవన నిర్మాణాన్ని మాత్రమే నిలిపివేయడమైనది.

(ఆ) కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద 2003-04 సంవత్సరంలో రూ.25 లక్షల అంచనా వ్యయంతో కందుకూరు బిసి బాలికల హాస్టల్‌ను మంజూరు చేయడమైనది. హాస్టల్ భవన నిర్మాణం నాసిరకంగా వున్నదని గౌరవనీయులైన కందుకూరు ఎం.ఎల్.ఏ గుర్తించారు. కనుక, పని నాణ్యతను పరిశీలించడానికి జిల్లా కలెక్టరు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ తన నివేదికను ఇంతవరకు సమర్పించలేదు. ఒంగోలులోని ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ద్వారా కమిటీ నివేదిక అందిన తరువాత మిగిలి పోయిన పనులను పూర్తి చేయడమవుతుంది.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం) : అధ్యక్షా, గత మూడు, నాలుగు సంవత్సరాల నుంచి ప్రతి సభలోనూ ఏదో ఒక రూపంలో ఈ ప్రశ్నను లేవనెత్తడం జరుగుతోంది. డీఆర్‌సి మీటింగులు, జిల్లాపరిషత్ మీటింగులలో దీనికి సంబంధించిన ప్రశ్నలు రావడం, హాస్టల్స్ మొదలైన వాటికి సంబంధించిన అంశాలు మూడు డిపార్టుమెంట్లలో కలిసి ఉన్నాయి. ఏ ప్రశ్న వేసినా, ఆ డిపార్టుమెంట్లతో పరిమితమవుతున్నారు తప్ప, మిగతా వాటికి స్పందించడం లేదు. 2003-04 సంవత్సరాలలో తెలుగు దేశం ప్రభుత్వ హయాములో ఎలుగుబండి సూర్యనారాయణకు కాంట్రాక్టు ఇచ్చారు, అందులో నాణ్యత లేదని ఒక విమర్శ ఉంది. గత నాలుగు సంవత్సరాల నుంచి ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తుంటే, సుమారు రూ.25 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి, రిపేర్ల పేరుతో మళ్ళీ రూ.15 లక్షలు ఖర్చు పెట్టారు. కానీ, ఈ రోజున కేవలం కాంపౌండ్ వాల్, రెసిడెన్షియల్ క్వార్టర్స్ మాత్రమే లేనందువలన నెలకు రూ.10వేలు అద్దె ఇస్తూ, ప్రక్కన హాస్టల్స్ నడుపుతున్నారు. వీటికి కావలసినంత స్థలం ఉంది, ప్రభుత్వం వాటిని కూలగొట్టి మంచిది కట్టించినా సరే, లేకపోతే రిపేర్లు చేసి వాడుకునేందుకు ఉపయోగించినా బాగుంటుంది. నాకు తెలిసినంతవరకూ అక్కడ ఎటువంటి లీకేజీలు గానీ, బీటలు వారడం, క్రాకులు గానీ, లేవు. నాణ్యతా ప్రమాణాల ప్రకారం పొలిటికల్‌గా గానీ, మీరు ఏ విధంగా చేసినా సరే, అద్దె హాస్టల్స్‌లో ఉన్న వారిని మాత్రం స్వంత భవనాలలోకి మార్చండి, లేదా వేలం వేసి అమ్మేసినట్లయితే, కొనుక్కునే వాళ్లు చాలా మంది ఉన్నారు. ఇంకా సింగరాయకొండలో రెండు హాస్టల్ భవనాలకు సంబంధించి రెండు ఫ్లోర్ల వరకు కట్టి ఆపేశారు. అదే విధంగా గుడ్లూరులో పెద్ద బిల్డింగ్ కూడా ఇదే విధంగా ఉంది. వీటిని బెగ్గర్లు, అసాంఘిక శక్తుల వారు ఎక్కువగా వాడుకుంటున్నారు. మీరు మూడు శాఖలను సమన్వయం చేసుకుని, క్రొత్త భవనాలను నిర్మించి, పిల్లలకు రక్షణ కల్పించేవిధంగా చేయండి. ఇప్పుడు సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు పెట్టినట్లయితే, వాళ్ళను వెంటనే స్వంత భవనాలకు తరలించవచ్చు. మీరు వీటి మీద కమిటీని నిజంగా వేశారా, లేదా? సంబంధిత కలెక్టరుకు చాలా సార్లు చెప్పాము. వీటికి సంబంధించి కమిటీని ఎప్పుడు వేశారు? ఎవరితో వేశారు? ఆ నివేదికలు వాటికి సంబంధించిన వివరాలు చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.20

మిస్టర్ చైర్మన్ : రామిరెడ్డి గారూ, మీరు లాస్ట్‌లో కరెక్ట్‌గా అడిగారు. ముందర ఉపన్యాసం ఇచ్చి, లాస్ట్‌లో కమిటీ గురించి అడిగారు. అది డైరక్ట్‌గా అడిగితే టైమ్ సేవ్ అవుతుంది.

( అంతరాయం )

ఈ రోజు ఉదయం 11 గంటలకు మనం బిజినెస్‌ను ముగించుకోవాలి. తరువాత కొంచం సమయం గ్యాప్ తీసుకుని బడ్జెట్‌ను ప్రవేశపెడతాము. ఈ లోపల మన సిబ్బందికి కొంచం ప్రిపరేషన్ అవసరం .

శ్రీ బి. సారయ్య (వరంగల్) : సర్, కమిటీని 2003లో వేసారు. గౌరవ ఎంఎల్‌ఏ గారి పిటిషన్ మీద కమిటీని వేయడం జరిగింది. నిన్న కూడా జిల్లా కలెక్టర్ గారికి ప్రిన్సిపాల్ సెక్రటరీ గారు, డైరక్టర్ గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. త్వరలో రిపోర్టు రాగానే పనులను మొదలు పెట్టడం జరుగుతుంది. గౌరవ సభ్యులు అడిగి

నవి మొత్తం 70 హాస్టళ్లు వున్నాయి. రూ.23.47 కోట్ల మొత్తాన్ని మంజూరు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఆ డబ్బు రాగానే మొత్తం హాస్టళ్ల పునర్నిర్మాణ పనులకు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ వై.శివరామిరెడ్డి (అనంతపూర్) : అధ్యక్షా, నా ఉరవకొండ నియోజకవర్గంలో ఒక బిసి రెసిడెన్షియల్ స్కూల్ బిల్డింగ్ 4, 5 సంవత్సరాల క్రితం ప్రారంభించబడి, ప్రస్తుతం శిధిలావస్థకు చేరిపోయే ప్రమాదం వున్నది. ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కట్టిన హాస్టల్ బిల్డింగ్‌కు కొద్దిపాటి డబ్బును ఖర్చు చేసి రిపేర్ చేసినట్లయితే ఆ బిల్డింగ్ ఉపయోగపడే అవకాశం వుంది. ఇంతకు ముందు వేరే కాంట్రాక్టర్ ఆ బిల్డింగ్‌ను కట్టడం జరిగింది. మేము తరువాత మరొకరిని తీసుకెళ్లి చూపిస్తే ఆ బిల్డింగ్‌ను పూర్తిగా డిమాలిష్ చేసి కొత్తగా కట్టాలని చెప్పిన పరిస్థితి వుంది. మరి ఆ విధంగా కట్టిన కాంట్రాక్టరు నుంచి ఆ మొత్తాన్ని రికవర్ చేస్తారా? అని అడుగుతున్నాను. వంద మంది బిసి విద్యార్థులకు అకామడేషన్ తక్కువగా వుండడం వల్ల ప్రతి సంవత్సరమూ వంద మంది విద్యార్థులను తీసుకునే పరిస్థితి లేదు. మరి ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారు? ఎవరి మీద చర్యలు తీసుకుంటారని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ బి.సారయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం మా దృష్టికి వచ్చింది. సాయిల్ టెస్ట్ జరపకుండా బిల్డింగ్ కట్టడం వల్ల కొన్ని లోపాలు జరిగాయి. అందుకు బాధ్యులైన వారి మీద యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది, బిల్డింగ్ పునర్నిర్మాణం చేయడం కూడా జరుగుతుంది.

మిస్టర్ చైర్మన్ : ప్రకాశం జిల్లాకు సంబంధించి, కమిటీ వేసి 7 సంవత్సరాలు అయిందని అన్నారు. ఆ రిపోర్టు తెప్పించుకుని యాక్షన్ తీసుకోండి.

Now, Question No.5143 (32) Minister for Major and Medium Irrigation.

## <u>గుంటూరు జిల్లాలో నల్లమడవాగు, నక్కవాగు, ఓగేరు వాగుల అభివృద్ధికి భూసేకరణ</u>

L.C.Q.No.5143 (32)

Dr.Rayapati Srinivas
K.S.Lakshmana Rao,

Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

a) the extent of land acquired for the developmet works of Nallamada Vagu, Nakka Vagu and Ogeru Vagu in Guntur District;

b) whether compensation has been paid for the said lands; and

c) if not, the reasons therefore and the time by which the compensation will be paid ?

HON'BLE MINISTER FOR MAJOR & MEDIUM IRRGATION:
(SRI P.SUDERSHAN REDDY)

a) An extent of 284.55 acres ofland has been acquired and an extent of 42.52 acres of land is in award stage.

b) Yes, Sir, so far an amount of Rs.105.80 lakhs has been paid.

c) The balance amount could not be released due to budgetary constraints. Balance compensation amount will be paid during 2011-2012.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు ( కృష్ణా, గుంటూరు) ః అధ్యక్షా, గుంటూరు జిల్లాలో నల్లమడ వాగు, నక్కవాగు, ఓగేరు వాగు ప్రాంతాల అభివృద్ధికి భూమిని, చిన్న సన్నకారు రైతుల నుంచి సేకరించారు. మంత్రి గారు 284 ఎకరాలు మాత్రమే సేకరించామని చెప్పారు, కాని ప్రభుత్వం 548 ఎకరాల భూమిని సేకరించడం జరిగింది. ఆ భూమిని ఎప్పుడో 10, 12 ఏళ్ల క్రితం సేకరించడం జరిగింది, వారికి నష్టపరిహారం ఇప్పటి వరకూ చెల్లించలేదు, ఎప్పటిలోగా చెల్లిస్తారు ? మార్కెట్ విలువ ఎప్పుడో 13 సంవత్సరాల క్రితం తీసుకున్నారు. అప్పుడు మార్కెట్ విలువ వేరు, ఇప్పుడు మార్కెట్ విలువ వేరు. ఇప్పటి మార్కెట్ విలువ ప్రకారం భూములకు నష్టపరిహారం చెల్లించాలని మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (గుంటూరు ) ః అధ్యక్షా, గుంటూరు జిల్లాలో ఇది చాలా ప్రాధాన్యత సంతరించుకున్న ప్రాజక్టు. అందువల్ల ఆ రోజులలో వేలాది ఎకరాల భూమిని ఆ ప్రాజక్టుకు ఇవ్వడం జరిగింది. ఎడ్లపాడు మండలంలో 251 ఎకరాలు, చిలకలూరిపేటలో 218 ఎకరాలు, పెద్దనందిపాడులో 7 ఎకరాలు, కాకు మానులో 70 ఎకరాలు, మొత్తం 546 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించడం జరిగింది. ఆ రోజులలో వేల రూపాయలలోవుండే భూమి ఖరీదు ఈ రోజు కొన్ని చోట్ల లక్షల రూపాయలకు, కొన్ని చోట్ల కోట్లాది రూపా యలకు చేరింది. వారికి ఇప్పటి వరకూ నష్టపరిహారం చెల్లించలేదు. ఆ రైతాంగానికి కోర్టుకు వెళ్లాలనే ఆలోచన కూడా లేదు. ఎన్నో ఇబ్బందులు పడి ఆ కుటుంబాలు నాశనం అయిపోయాయి. వారికి నష్టపరిహారం ఎప్పటి లోగా చెల్లిస్తారు, అది ఎవరి ఆధీనంలో వుందో చెప్పమని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ టిజివి కృష్ణారెడ్డి ః 546 ఎకరాల భూమిని అసలు ఏ సంవత్సరంలో ...

మిస్టర్ చైర్మన్ ః మీరు ఉపన్యాసం ఇవ్వకండి, డైరక్ట్‌గా పాయింట్‌కు రండి.

శ్రీ టిజివి కృష్ణారెడ్డి (గుంటూరు) ః ఈ భూమిని 13 సంవత్సరాల క్రితం అక్వైర్ చేసారు.

మిస్టర్ చైర్మన్ ః మరి మీరు క్వశ్చన్ ఎందుకు వెయ్యలేదు ?

శ్రీ టిజివి కృష్ణారెడ్డి ః క్వశ్చన్ వేయకపోయినా విషయం చెప్పవచ్చును కదా. 251 ఎకరాల భూమిని 13 సంవత్సరాల క్రితం అక్వైర్ చేసారు. 218 ఎకరాల భూమిని 2008 లోను, 7 ఎకరాలను 2005 లోను, కాక మాను గ్రామంలో 2005లో 75 ఎకరాల భూమిని సేకరించడం జరిగింది. మంత్రి గారిని సవివరంగా చెప్పమ నండి. ఇన్ని సంవత్సరాలు అయినా కాని, ఇంకా కోటి రూపాయలను మాత్రమే చెల్లించామంటే, మొత్తం నష్టపరి హారం ఎప్పుడు చెల్లిస్తారు ? ఎన్ని సంవత్సరాల క్రితం అక్వైర్ చేసారు, ఇప్పుడు మళ్లీ రివైజ్ చేస్తారా లేదా ?

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి (బోధన్)ః నల్లమడ వాగు దగ్గర 80 ఎకరాలు, నక్కవాగు దగ్గర 270 ఎకరాలు, ఓగేరు వాగు దగ్గర 218 ఎకరాలు మొత్తం 568 ఎకరాల భూమిని సేకరించడం జరిగింది.

శ్రీ టిజివి కృష్ణారెడ్డి ః వారి ఆన్సర్‌లో ఇచ్చింది 284 ఎకరాలని ఇచ్చారు. ఇప్పుడు 568 ఎకరాలని చెబుతున్నారు.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి ః ఓగేరు వాగు ఇంకా సర్వే లోనే వుంది, సర్వే పూర్తి చేయాల్సి వుంది. ఓగేరు వాగుకు కావలసింది 78 ఎకరాల భూమి మాత్రమే. కాని ఫ్లడ్ వచ్చినపుడు పట్టాదారుల భూములు ఈ కెనాల్‌లో పోయాయి. కాబట్టి దానిని కూడా క్లెయిమ్ చేస్తున్నారు. ఇవన్నీ పరిశీలించిన తరువాత తప్పనిసరిగా ఆ విధంగా చేస్తే బాగుంటుందని చేస్తున్నాము. ఇంత వరకూ రూ.1,05,08,000 పేమెంట్ చెల్లించడం జరిగింది. ఇంకా రూ.88.54 లక్షలు చెల్లించాల్సి వుంది. ఈ నెలలో రూ.57.46 లక్షలు విడుదల చేస్తున్నారు. బాలెన్స్ రూ.31.08 లక్షలు జూన్‌లో రిలీజ్ చేస్తాము. అదే విధంగా నక్క వాగు దగ్గర భూమి విలువ రూ.2.70 కోట్లు అయింది. దానికి సంబంధించి రూ.2.35 లక్షల ఎల్ఓసి ఇచ్చాము. ఫైనాన్స్ వారికి చెప్పి ఆ మొత్తం రిలీజ్ చేయిస్తాము.

శ్రీ టిజివి కృష్ణారెడ్డి ః సర్, ఒక్క నిమిషం ...

MR.CHAIRMAN: Now, I am going to the next question. I have already .......

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి ః సర్, ఈ నెలలో అమౌంట్ రిలీజ్ చేస్తున్నాము. ఎల్ఓసి ఈ మంత్‌లో రిలీజ్ చేస్తున్నాము.

శ్రీ టిజివి కృష్ణారెడ్డి ః అది కాదు సర్,

MR.CHAIRMAN: Mr.T.G.V. Krishna Reddy, your name is not there. I am not allowing you. I am going to the next question.

శ్రీ టిజివి కృష్ణారెడ్డి ః 13 సంవత్సరాల క్రితం వున్న రేటు వేరు, ఇప్పుడు వున్న రేటు వేరు. కాబట్టి ఈ రేటును మళ్లీ రివైజ్ చేయిస్తామని మంత్రి గారిని హామీ ఇవ్వమనండి.

10.20am

MR. CHAIRMAN: Then, at 11 'o clock, I will say that all the Questions are deemed to have been answered.

(అంతరాయం )

శ్రీ పి. సుదర్శనరెడ్డి ః రివైజ్డ్ రేట్ల గురించి, అటు నుండి అంటున్నారు. ఎక్సెప్ రేట్లు అడుగుతున్నారు. దానికి సంబంధించి డబ్బులు ఇవ్వడం ఆలస్యం అయింది. పరిశీలించి తప్పకుండా చేస్తాము.

## ఎకో-టూరిజం పేరుతో ప్రైవేటు కంపెనీలకు భూ బదలాయింపు

LCQ No. 33 (5305) SRI KAPILAVAI DILEEP KUMAR,

Will the Minister for Forests, Environment, Science and Technology be pleased to state:

a) The extent of land diverted in favour of private firms and companies in the name of Eco-Tourism in the State.

b) Whether these firms have set up permanent structures in these allotted sties; and

c) If so, action taken against firms which have violated the norms?

MINISTER FOR FORESTS, ENVIRONMENT, SCIENCE & TECHNOLOGY (SRI S. VIJAYA RAMA RAJU)

a) No extent of land was diverted in favour of private firms and companies in the name of Eco-Tourism in the State.

b) No Sir.

c) Does not arise.

శ్రీ కె. దిలీప్‌కుమార్ః అధ్యక్షా, మంత్రిగారు ఎప్పటిలాగానే ఈ సమస్య ఉత్పన్నం కాదని అన్నారు. సభ్యులందరికి తెలుసు. బొటానికల్ గార్డెన్స్‌కిగాను కాంపెన్‌సేటరీ ల్యాండ్ కోసం కడపలో తీసురసని ఇక్కడ స్టార్ హోటల్స్‌కి అనుమతిని ఇచ్చారా? కొత్తగూడెంలో అడవులు మాయంఅని ఈనాడు దినపత్రికలో పెద్దగా పతాక శీర్షికలో ప్రచురించడం కూడా జరిగింది. ఇప్పటికిప్పుడు పెద్ద పెద్ద మెషనరీలతో గోతులు త్రవ్వి పెట్టారు. పెద్ద పెద్ద స్టార్ హోటల్స్‌కి అనుమతిని ఇచ్చారా, లేదా? వనస్థలిపురంలో కూడా ఇచ్చారు. నేను అక్కడ నాలుగు గెస్ట్ హౌజ్‌లు నిర్మిస్తున్నవాటిని చూసాను. రిజర్వ్ ఫారెస్ట్‌లో పెద్ద పెద్ద స్ట్రక్చర్స్ నిర్మాణం చేయడానికి వీలు లేదని డైరెక్షన్స్ ఉన్నాయి. యాక్ట్ ఉంది. ఈ సందర్భంగా ఎకో టూరిజం పేరుతో అటవీ భూములను త్రవ్వాలని ఎందుకు చేస్తున్నారు. ఆ వివరాలు సభ ముందు పెట్టడానికి వెనుకంజ ఎందుకు వేస్తున్నారు. బొటానికల్ గార్డెన్స్‌లో తివారి కంపెనీ పని చేస్తుందా, లేదా? అనిల్ కామినేనివారికి రాత్రి సఫారీకి అనుమతిని ఇచ్చారా,

లేదా? వారికి కడపలో స్థలం ఇస్తే, దానిని కూడా మరొక కంపెనీకి ఇచ్చే ప్రయత్నం చేయడం వాస్తవం, అవునా, కాదాఅని అడుగుతున్నాను. సభలో ఈ విషయాలు దాచి పెట్టడం ఎందుకో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ టి. భాను ప్రసాద్ రావు (కరీంనగర్ ) : బొటానికల్ గార్డెన్స్‌లో నైట్ సఫారీకి ఇచ్చిన భూమిలో ఫైవ్ స్టార్ హోటల్స్‌కిగాను 40 శాతం చెట్లు నరికారు. ఆ ప్రాంతంలోని ఎకొలాజికల్ బ్యాలెన్స్ దెబ్బతినే విధంగా ఉందని ఎన్నో సార్లు ఎన్నో సందర్భాల్లో అక్కడి రెసిడెంట్స్ పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది. అయినా కూడా మంత్రిగారు ఎకో టూరిజం పేరుతో ఎక్కడా స్థలం అన్నారు. అక్కడి వారు కోర్టుకు కూడా వెళ్లారు.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ( పాతపట్నం ) : సభ్యులకు మనవిచేసేదేమంటే, ప్రైవేట్ వ్యక్తులకు ఈ భూమిని ధారాదత్తం చేయడం లేదు.

( అంతరాయం )

సెంట్రల్ గవర్నమెంట్ మొదట దీనిని ఎకో టూరిజం ప్రాజెక్ట్ ప్రారంభం చేయడానికి 114 హెక్టార్ల భూమిలో అనుమతిని ఇచ్చారు. దాని వల్ల ఎకో టూరిజం వేయడం అంటే ఫారెస్ట్రీ యాక్టివిటీని తీసి, నాన్ ఫారెస్ట్రీ యాక్టివిటి చేయడానికి దానిలో భాగంగా, యూకలిప్టస్, సుబాబులు వంటి మహా వృక్షాలను మాత్రమే నరికారు. వేరే వృక్షాలను నరకలేదు.

-INTERRUPTION-

ఈనాడులో వచ్చిందని అన్నారు. ఈనాడు ఏమయినా భగవద్గీతనా?

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి: అధ్యక్షా, ఇది సీరియస్ ఇష్యూ. మంత్రిగారు ఆలోచించాలి. ఎకో టూరిజం పేరుతో పర్యావరణాన్ని దెబ్బతీయరాదు.

శ్రీ కె.ఆర్. అమోస్: అధ్య క్షా, సభను మిస్‌లీడ్ చేస్తున్నారు....

శ్రీ టి. భానుప్రసాద్: అధ్యక్షా, కావాలంటే వెళ్లి పరిశీలించి వద్దాము. పెద్ద పెద్ద వృక్షాలను కొట్టివేసారు. కావాలంటే ఇన్స్‌పెక్షన్‌కి వెళదాము.

( అంతరాయం )

10 మంది సభ్యులు ఒకేసారి చెబితే మంత్రి ఒకరే. ఇలా అయితే నేను ఎలా చెప్పాలి?

( అంతరాయం )

MR. CHAIRMAN: Rajendra Prasad garu, please sit down. I am asking you to sit down….This is my direction. Please take your seat…..You don't want to listen to the Minister's reply?

శ్రీ శత్రుచర్ల విజయరామరాజుః అధ్యక్షా, అడవులను సంరక్షించడంలో, వాటిని కాపాడడంలో ఇప్పుడు ఎవరయితే బాధను వ్యక్తపరుస్తున్నారో, వారికన్నా ముందుగానే నేను ఉంటాను. Sir, that's why, again I got this Forest Portfolio. ఇన్ని హెక్టార్ల బొటానికల్ గార్డెన్స్‌ని నాన్ ఫారెస్ట్రీ ఆక్ట్ క్రింద ఇచ్చారు. అది ఇప్పుడు ఫారెస్ట్ ఏరియా కాదు. It is no more forest area now. దానికి సంబంధించి అక్కడ ఉన్న చెట్లలో 4,448 చెట్లకి అనుమతి ఉంటే కేవలం 2,365 యూకలిప్టస్, సుబాబులు చెట్లను నరకడం జరిగింది.

-INTERRUPTION-

శ్రీ టి. భానుప్రసాద్ః వేరేవి నరకలేదా? వెళ్లి చూద్దాము.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు "ఇప్పుడే వెళదాము, చూసి వద్దామని " అనసాగారు )

శ్రీ శత్రుచర్ల విజయరామరాజుః ఈ ప్రభుత్వానికి దాచేది ఏమీ లేదు. 2000 సంవత్సరంలో అనుమతి ఇచ్చారు.

( అంతరాయం )

శ్రీ టి. భానుప్రసాద్ః అధ్యక్షా, దీని మీద అరగంట చర్చకు అనుమతిని ఇప్పించండి.

MR. CHAIRMAN: Then, we will have separate discussion on this for half an hour.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, చర్చ ఎందుకు? మంత్రిగారు వెళదామని అంటున్నారు. వెళ్లివద్దాము.

MR. CHAIRMAN: Half an hour discussion on this. The request has come and further, I will talk to the Minister and decide.

శ్రీ దాడి వీరభద్రరావుః మంత్రిగారు వెళ్లివద్దామని అన్నారు. వారికి అభ్యంతరం లేదు. ఏదో ఒక రోజు డిసైడ్ చేసుకొని ప్రశ్నకు సంబంధించిన, శ్రద్ధ కనపరచిన సభ్యులను తీసుకువెళితే బాగుంటుంది. చర్చ వల్ల ప్రయోజనం ఉండదు.

-INTERRUPTION-

MR. CHAIRMAN: (addressing Sri S. Vijaya Rama Raju) You please take the Members to the spot.

SRI S. VIJAYA RAMA RAJU: I have no objection Sir.

-INTERRUPTION-

CHAIRMAN: I will talk to them and give the date.

-INTERRUPTION-

SRI S. VIJAYA RAMA RAJU: I have no objection for visit, but then, why half an hour discussion Sir?

ఉ.10.30

**కడప జిల్లా, జమ్మలమడుగు వద్ద ఎసిసి సిమెంట్ కంపెనీ కొరకు భూసేకరణ**

LCQ No. 34 (5020 )

MR. CHAIRMAN: LCQ No. 5020 is postponed at the request of the Members.

LCQ No. 35 (5286) SRI PUVVADA NAGESWARA RAO<br>SRI JALLI WILSON

Will the Minister for Major Industries be pleased to state:

a) the number of acres of land acquired by M/s A.C.C. Cement Company from the Ryots so far, to set up Cement Factory at Jammalamadugu in Kadapa District

b) the reasons for not setting up the Cement Factory till now even after 15 years; and

c) the steps taken by the Government to provide assistance to the evacuees who deprived of crop lands as well as lively hood?

MINISTER FOR MAJOR INDUSTRIES, SUGAR, COMMERCE & EXPORT PROMOTION (DR J. GEETHA REDDY)

a) M/s ACC Cement Company has purchased 2700 acres of land directly from the farmers without Government involvement to set-up the cement factory at Gollapalli Village, Mylavaram Mandal, YSR Kadapa District.

b) The ACC Cement Company has informed that the main reason for not setting up of the cement factory till now, even after 15 years, the delay in issue of mining lease from the Directorate of Mines & Geology.

c) The Government was not involved in the land acquisition and no farmer was evacuated from the crop lands by the Government.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః అధ్యక్షా..

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, రైతుల నుండి సేకరించిన భూములను కూడా చూడడానికి ఒకసారి టూర్ పెట్టించండి. మేము కూడా చూస్తాం.

మిస్టర్ ఛైర్మన్ : రాజకుమారి గారూ, ఒక ప్రొసీజర్ లేకుండా ఏమి మాట్లాడతారు? ఇది సభ. ప్రతి అంశానికి ఒక ప్రొసీజర్ ఉంటుంది. మీరు ఇక్కడకు వచ్చి మూడు సంవత్సరాలైంది. తరువాత నా ఛాంబర్‌కు వచ్చి మీకు కావలసింది అడగండి. I will definitely consider this point. చర్చ మధ్యలో వచ్చి రైతులు అంటారు. ఇప్పుడు సిమెంట్ ఫ్యాక్టరీల గురించి మాట్లాడుతుంటే, మరల రైతులు అంటారు. దేనికైనా ఒక పద్ధతి ఉంటుంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ( ఖమ్మం ) : అధ్యక్షా, మంత్రి గారు, ప్రభుత్వం దీనిలో ఇన్‌వాల్వు అయి విచారణ చేయలేదనీ, తమ బాధ్యత లేదని చెబుతున్నారు. ఈ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం. దీనికి ఒక చట్టం ఉంది. ఒక ఫ్యాక్టరీ పెట్టడం కోసం ఫ్యాక్టరీ పేరు మీద ఆ యజమాని రైతుల దగ్గర నుండి 2700 ఎకరాల భూమిని కొనుక్కున్నాడు. ఇంత వరకు ఫ్యాక్టరీని పెట్టకపోయినా, తగిన చర్య తీసుకోవడానికి వారి దగ్గర చట్టాలు లేవా? వారి శాఖ పరిధిలో తగిన చర్యలు తీసుకోవడానికి చట్టాలు లేకపోతే మిగతా శాఖల పరిధిలో చట్టాలు లేవా? మీ ప్రభుత్వమే నడుస్తుంది కదా. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ఉన్నప్పుడు, how can that man possess 2700 acres of land? It is an offence. లేకపోతే, ఫ్యాక్టరీ పెడతానని పెట్టకుండా మోసం చేస్తే బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ క్రింద కేసు పెట్టాలి. మీ శాఖకు డైరక్ట్‌గా చర్య తీసుకోవడానికి వీలు కాకపోతే సంబంధిత శాఖలకు వ్రాసి పేదవాళ్లకు, రైతులకు సహాయం చేయడానకి ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా నేను మంత్రి గారిని కోరుతున్నాను. ఈ అంశం మంత్రి గారి దగ్గరకు వచ్చిన తరువాత అయినా, ఏదో కన్సడరేట్‌గా ఉంటారనుకుంటే మాకేమీ సంబంధం లేదంటే.. నాకు కొద్దిగా బాధగా అనిపిస్తోంది. మేడమ్, దీనిపై కొంచెం ఆలోచించండి. ఒక రెప్యుటెడ్ కంపెనీ, కడప జిల్లాలో రైతుల నుండి అతి తక్కువ ధరకు ఎకరం రూ.5000ల నుండి రూ.1,00,000ల వరకు 2700 ఎకరాలను కొనుగోలు చేసింది. ఈరోజు అదే భూమి ఎకరం రూ.4లక్షలైనా, రూ.10లక్షలైనా దొరికే పరిస్థితి లేదు. ఇది ఎంత అన్యాయం. అక్కడి నుండి తొలగించిన వారికి తిరిగి భూములు ఇస్తారా, ఆ ఫ్యాక్టరీలో ఉద్యోగాలు ఇస్తారా? గ్యారంటీ ఏమిటి? ఏమి చేయాలనే దాని మీద ఫైల్ వ్రాసి, ఒకవేళ కావాలని మోసం చేస్తే, బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ క్రింద కేసు పెట్టాలి. Whose delay it is? ఆ భూమిని కొనుగోలు చేసి 15 సంవత్సరాలైనా ప్రభుత్వం మాట్లాడకుండా ఉంటుందా? ఫ్యాక్టరీ కోసం భూమిని కొనుగోలు చేశారు. ఇంకా ఫ్యాక్టరీని ప్రారంభించలేదు కాబట్టి ఆ డీల్ రద్దు అయ్యేట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా.. చిన్న క్లారిఫికేషన్.. గుంటూరు జిల్లాలో అంబుజా సిమెంట్ వారు..

మిస్టర్ ఛైర్మన్ : కృష్ణారెడ్డి గారూ, మెయిన్ క్వశ్చన్ వారు వేశారు. ముందు దానికి సమాధానం రానివ్వండి. అన్ని క్లబ్ చేస్తే ఎలా? I will give you time. గుంటూరు జిల్లా అంటే.. మొత్తం అడగండి.

డా. జె. గీతారెడ్డి ( జహీరాబాద్ ) : అధ్యక్షా, ఫ్యాక్టరీ పెట్టడం కోసమని ప్రోత్సాహకాల కోసం ప్రభుత్వం దగ్గరకు వస్తే, ప్రోత్సాహకాలు ఇచ్చేటప్పుడు స్థానిక ప్రజలకు అక్కడ ఉపాధి కల్పించాలని ఒత్తిడి తీసుకు వచ్చే

అవకాశం ఉంది. ల్యాండ్ సీలింగ్ అంశం పరిశ్రమల శాఖ క్రిందకు రాదు. రెవెన్యూ శాఖ క్రిందకు వస్తుంది కాబట్టి, రెవెన్యూ శాఖా మంత్రి గారిని ఈ ప్రశ్న అడిగితే సంబంధిత మంత్రి గారు సమాధానం చెప్పే అవకాశం ఉంది. మొదటిసారి, 1995 వ సంవత్సరంలో ఎకరానికి రూ.50,000ల చొప్పున 800 ఎకరాలను కొన్నామనీ, తరువాత 2006 వ సంవత్సరంలో రూ.1.25లక్షలకు 1200 ఎకరాలను కొన్నామనీ, మరల 2010 వ సంవత్సరంలో ఎకరం రూ.4.00లక్షలకు 700 ఎకరాలను కొన్నట్లు ఆ ఫ్యాక్టరీ వాళ్లే సమాచారాన్ని పంపించారు. ప్రయివేట్‌గా రైతుల దగ్గర కొంటున్నప్పుడు పరిశ్రమల శాఖ దగ్గర ఎటువంటి సమాచారం ఉండదు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేట్ పెట్టుబడులు ఉంటాయి, ప్రయివేట్ ప్రమోటర్లు ఉంటారు. వాళ్లంతా రైతుల దగ్గర భూములను పరిశ్రమల కోసం నేరుగా కొంటే పరిశ్రమల శాఖకు ఎటువంటి సమాచారం రాదు. But, ACC Cement Company is a very reputed and familiar Company. అన్ని రాష్ట్రాలలో ఏసీసీ కంపెనీకి సిమెంట్ ఫ్యాక్టరీలున్నాయి. ఆంధ్రరాష్ట్రంలో వారి ఫ్యాక్టరీ లేదు కాబట్టి వాళ్లు ఇక్కడకు వచ్చి మైనింగ్ లీజు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకుంటే, జూన్, 2010 వ సంవత్సరంలో వాళ్లకు మైనింగ్ లైసెన్స్ లభించింది. మైనింగ్ లైసెన్స్ ఇచ్చేటప్పుడు మూడు సంవత్సరాలలో ఫ్యాక్టరీని ప్రారంభించాలనీ, provided you get your environmental clearances అని చెప్పడం జరిగింది. ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ కోసం వాళ్లు కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత శాఖకు దరఖాస్తు చేసుకొని ఉన్నామని రాష్ట్ర ప్రభుత్వానికి లెటర్ పంపించడం జరిగింది. గౌరవ సభ్యులు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారు సభలో ప్రశ్న వేసిన తరువాత మాత్రమే ఈ విషయాలన్నీ తెలిసాయి. తరువాత, మా శాఖ నుండి కరెస్పాండ్ చేస్తే వాళ్లు చెప్పినది ఏమిటంటే.. They are very keen to start. They are waiting for Environmental and Pollution clearances. ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ వచ్చిన వెంటనే ఫ్యాక్టరీ ప్రారంభించడానికి సిద్దంగా ఉన్నామని వాళ్లు చెబుతున్నారు. ఇంత మంచి రెప్యుటెడ్ కంపెనీ తప్పకుండా.. I am sure, it has been there since 1936. వాళ్ల మీద ఒత్తిడి తీసుకువద్దాం. ఆ ఫ్యాక్టరీ స్థాపనకు ప్రోత్సహకాలు ప్రభుత్వం తరపున ఇచ్చేటప్పుడు అక్కడున్న స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని చెప్పడం జరిగింది.

శ్రీ జెల్లి విల్సన్ ( కృష్ణా ) : అధ్యక్షా, ప్రస్తుతం అక్కడ పంట పొలాలు లేవూ, ఫ్యాక్టరీ కూడా లేదు. దీనివల్ల అక్కడ అడవి పెరుగుతోంది. అడవి పెరగడం వల్ల, అక్కడి నుండి వచ్చే అడవి పందులు చుట్టు ప్రక్కల ఉన్న పంట పొలాలను నాశనం చేసేటటువంటి పరిస్థితి ఈరోజు కనపడుతోంది. వాళ్లు ఫ్యాక్టరీ పెడతామని చెప్పిన తరువాత, అక్కడ ప్రయివేటు ఫ్యాక్టరీలు, ప్రభుత్వ ఫ్యాక్టరీలు చాలా వచ్చాయి. వాళ్లు రైతులకు నష్ట పరిహారం పెద్ద మొత్తంలో ఇవ్వడమే కాకుండా, స్థానికులకు ఉపాధిని కూడా కల్పించారు. కాని, ఈ ఫ్యాక్టరీ కోసం సేకరించిన భూమి యజమానులకు తక్కువ నష్టపరిహారం చెల్లించి, గ్రామ సభల ద్వారా సదరు భూమిని కోల్పోయిన కుటుంబాల వారికి ఉపాధిని కల్పిస్తామని చెప్పిన ఈ సంస్థ అడ్రస్ లేకుండా పోయేటటువంటి పరిస్థితి కనపడుతోంది. ఇప్పటికైనా, వారికి ఉపాధిని కల్పించేటట్లు, తక్కువ ధరలకు సేకరించినటువంటి భూములకు న్యాయబద్దంగా ఎక్కువ మొత్తంలో నష్ట పరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. అక్కడి పంటపొలాలను అడవి పందుల నుండి కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అలాగే, ఫ్యాక్టరీని స్థాపిస్తే అక్కడ అడవి పందులు ఉండవు కాబట్టి చుట్టుప్రక్కల ఉన్నటువంటి పంట పొలాలు రక్షించబడతాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు (నల్గొండ) : అధ్యక్షా, ఈ 2700 ఎకరాల భూమి ఫ్యాక్టరీ యాక్టు క్రిందకు వస్తుందా? లేదా? ఫ్యాక్టరీ యాక్ట్ క్రిందకు వస్తే ల్యాండ్ సీలింగ్‌ను కూడా అమలు చేయాలి కదా. ఒక వ్యక్తి 2700 ఎకరాల భూమిని కొనుగోలు చేస్తే, ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని ఎందుకు అమలు చేయలేదు? కారణం ఏమిటి? రెండవది, వాళ్లు భూమిని సేకరించి 15 సంవత్సరాలు దాటింది. 15 సంవత్సరాలు దాటిన తరువాత నిబంధనలను అతిక్రమిస్తే, కఠినమైన చర్యలు తీసుకోవాలి కదా. ఇప్పటికైనా చర్యలు తీసుకునే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? లేకపోతే ఆ భూమిని పేదవాళ్లకు, రైతులకు ఇచ్చేయండి.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ, ప్రయివేటు భూములైతే ప్రభుత్వం జోక్యం చేసుకోవడానికి వీలు లేదని అన్నారు. కాని, గుంటూరు జిల్లాలో ప్రభుత్వ భూములను అంబుజా సిమెంట్ వారికి మైనింగ్ లీజుకు ఇచ్చి 12 సంవత్సరాలు అయింది. ఫ్యాక్టరీని స్థాపించడానికి అన్ని క్లియరెన్స్‌లు వచ్చాయి. వాళ్లు ఫ్యాక్టరీని ఎందుకు స్థాపించడం లేదు? అలాగే, వారే ప్రయివేటు భూములను 1200 ఎకరాలను సేకరించి ఆ భూములను కనీసం రైతులకు కూడా అప్పగించడం లేదు. పైగా సంఘీ గ్రూపు వాళ్లు 2000 ఎకరాలు ప్రభుత్వ భూమిని మైనింగ్ లీజు కోసం తీసుకొని ఇంతవరకు అక్కడ ఫ్యాక్టరీని కూడా స్థాపించ లేదు. ప్రభుత్వ భూమిని తీసుకున్నప్పుడు స్పందించరు. ప్రయివేటు భూమిని తీసుకున్నప్పుడు స్పందించరు. దీనిపై ఏమి చర్య తీసుకుంటారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.10.40

డా. జె. గీతారెడ్డి : అధ్యక్షా, విల్సన్ గారు చెప్పినట్లు ఎంప్లాయిమెంట్ జనరేషన్ గురించి చేస్తున్నాము. మరి గత 15 సంవత్సరాలుగా ఏమీ చేయలేదంటే దానికి జవాబు చెప్పలేము. ల్యాండ్ సీలింగ్ విషయం మా శాఖకు సంబంధించినది కాదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : మా శాఖకు సంబంధం లేదంటే ఎలా? కోఆర్డినేట్ చేసుకోవలసిన అవసరమున్నది కదా!

డా. జె. గీతారెడ్డి : ఇప్పుడే కదా మా దృష్టికి వచ్చింది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అదే జిల్లాలో లైసెన్స్ లేకుండా ల్యాండ్స్ ఇచ్చారు. అలాగే ఐరన్ ఓర్ త్రవ్వుకొని పోయారు. ఏమీ మాట్లాడలేదు. ఇక్కడ ఫ్యాక్టరీ పెట్టలేదు. పర్మిషన్ ఇవ్వకుండా ఎలా ఒప్పుకుంటారండీ?

డా. జె. గీతారెడ్డి : మీరు అలా misinterpret చెయ్యకండీ. This is a pro-farmer Government, మా దృష్టికి ఇప్పుడు వచ్చింది. వాళ్లకి మైనింగ్ లైసెన్స్ జూన్, 2010 లో వచ్చింది. వచ్చిన తరువాత 3 సంవత్సరాలు టైం ఉంటుంది they should start construction. ఈ మూడేళ్లలో వాళ్లు ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ తీసుకురావాలి. అంతవరకూ ఫ్యాక్టరీ కట్టడానికి వీలు లేదు. కన్‌స్ట్రక్షన్ జరిగేటప్పుడు మా దగ్గర

ఇన్సెంటివ్స్ కొరకు వచ్చిన తరువాత we will certainly insist అక్కడ భూములు కొన్న రైతులకు తప్పకుండా న్యాయం చేస్తాము.

(అంతరాయం)

మైనింగ్ లైసెన్స్ జూన్ 2010 లో వచ్చింది. ఆ తరువాతే they can proceed. 15 సంవత్సరాలు అంటే I am not answerable to that question and here I do not concern my department.

**220 కె.వి. కేబుల్స్ ఏర్పాటులో కోట్లాది రూపాయల దుర్వినియోగం**

LCQ No. 5221 (36) SRI PONGULETI SUDHAKAR REDDY,

Will the Minister for Information Technology & Communication Department be pleased to state:

a) Whether it is a fact that Crores of rupees have been misappropriated in laying of 220 KV underground cables;

b) Whether it is also a fact that the contracts for laying of underground cabling works have been entrusted to the Biharies without following the norms;

c) Whether it is also a fact that these contractors are digging the road indiscriminately creating huge problems; and

d) If so, the action taken in this regard?

MINISTER FOR INFORMATION TECHNOLOGY & COMMUNICATION DEPARTMENT (SRI PONNALA LAKSHMAIAH) ON BEHALF OF THE HON'BLE CHIEF MINISTER:

a) No Sir.

b) No Sir.

c) No Sir.

d) Does not arise.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ( ఖమ్మం ) ః అధ్యక్షా, అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులతో ఉస్మానియా యునివర్శిటీ నుండి మౌలాలి, ఇమ్లీబన్, చాంద్రాయణగుట్ట పరిధిలో 16 కిలోమీటర్లు కేబుల్ 220 కె.వి. పనులు జరుగుతున్నాయి. విజయ ఎలక్ట్రికల్స్ అనే సంస్థ ఈ పనులను తీసుకొని నిబంధనలకు నీళ్లు వదిలి సబ్ కాంట్రాక్ట్ బీహారీలకు ఇచ్చి రెండుమీటర్లులోతు, రెండు మీటర్లు వెడల్పు ఉండాల్సిన ఈ త్రవ్వకాలలో ఒకదానిమీద ఒకటి పెట్టడం జరుగుతోంది. పక్కపక్కనే ఉండవలసిన కేబుల్స్‌ను ఒకదానిమీద ఒకటి పెట్టి పనులను లోపభూయిష్టంగా చేయడం జరుగుతోంది. కలకత్తా మహానగరంలో ఇటువంటి కేబుల్ వ్యవస్థ వల్లనే మూడు రోజులు కరెంటులేకుండా పోయింది. ఇటువంటివి చాలా ప్రమాదకరమైనవి. కాబట్టి నేను తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే ఈ విషయమై సమగ్ర దర్యాప్తు జరిపించి, విజిలెన్స్ వారి దృష్టికి తీసుకురావాలి. మంత్రిగారు అన్నిటికీ లేదు లేదు అని చెప్పారు, కానీ వివరంగా 33 కె.వి. దెబ్బతిన్నది, 132 కె.వి సామర్థ్యం గల కేబుల్ వ్యవస్థ ఈ త్రవ్వకాలలో దెబ్బతిన్నది. లోపభూయిష్టమైన పనులు జరుగుతున్నాయి. ఎటువంటి అనుభవం లేని బీహారీ సంస్థకు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చి పనులు జరుపుతున్నారు. ఇప్పుడు నేను ఏవైతే సభ దృష్టికి తీసుకువచ్చానో వాటిని ప్రూవ్ చేయగలను. కాబట్టి దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపించవలసిందిగా కోరుతున్నాను.

(ఈ దశలో గౌరవ మంత్రివర్యుల మైక్ పనిచెయ్యలేదు.)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగాం) ః అధ్యక్షా, మెరుగైన విద్యుత్ సరఫరా కోసం ముఖ్యంగా పట్టణంలో అత్యంత శ్రద్ధ వహించి ఎక్కువ ఖర్చు అయినా కానీ, ఈ భూగర్భ కేబుల్ విధానాన్ని అమలు పరచడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. కార్పొరేషన్ ద్వారా ఒక పథకం, జపనీస్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో రెండు పథకాలు ఈ నగరంలో చేపట్టడం జరిగింది. దీంట్లో నిబంధనలకు అనుగుణంగా టెండరు విధానం ఏర్పడడం జరుగుతుంది. దానిలో భాగంగా పనులు జరుగుతాయి. రెండు మీటర్ల ప్రస్తావన వచ్చింది. ఇది 1.8, 1.8 మీటర్లుగా ఒప్పందం కుదిరింది.ఈ మధ్యనే 8వ తేదీన విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ, ఏపి ట్రాన్స్‌కోలో శాంపిల్ ఇన్స్పెక్షన్స్ జరిగాయి. దీనిలో వచ్చిన సమాచారం మేరకు, డిజైన్ మేరకు విజిలెన్స్ విభాగం ధృవీకరించింది. అయినప్పటికీ ఈ పనులలో ప్రణాళికా లోపం గానీ, అవకతవకలు గానీ ఉండకుండా చర్యలు తీసుకొని చేస్తున్నాము. దానికి అనుగుణంగా ప్రభుత్వం స్పందించిందనే విషయాన్ని చెబుతున్నాను. ఈ విషయంలో ముగ్గురు క్వాలిటీ కంట్రోల్ ఇంజనీర్లు, ముగ్గురు ఫీల్డు ఇంజనీర్లు, రెండు కాంట్రాక్ట్ ఏజెన్సీల సమక్షంలో శాంపిల్ ఇన్స్పెక్షన్స్ జరిగాయి. ఇందులో ఎలాంటి అవకతవకలు లేవని తెలియచేస్తున్నాను. అలాగే మిగతా ప్రాంతాలలో కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటాము.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః మంత్రిగారి మైక్‌కు పవర్ కట్ అయింది.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః మినిస్టరు గారి పవర్ తగ్గింది.

MR. CHAIRMAN : Please call the technical assistant.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : పవర్ తగ్గలేదు. పవర్ లేక కాదు. వ్యవస్థ లోపాలను పవర్‌మీద చూపించడం భావ్యం కాదు. పవర్ ఉన్నది. మెరుగైన సరఫరా కోసం ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాదు పట్టణంలో భూగర్భంలోంచి కేబుల్ వ్యవస్థను ఎక్కువ ఖర్చు అయినప్పటికీ, అమలు చేస్తున్నాము. దీనిలో భాగంగా వస్తున్న ఆరోపణలను ఎదుర్కోవడానికి గాను అందులో ఉన్న నిజానిజాలను నిగ్గు తేల్చడం కోసం విజిలెన్స్ వింగ్ 6 శాంపిల్స్ టెస్టింగ్ చేపట్టింది. అయితే ఇందులో ఏ మాత్రం తేడాలేదని చెప్పడం జరిగింది. అందుకనే సమాధానంలో లేదు, కాదు అని చెప్పడం జరిగింది. ఇప్పుడు జరుగుతున్న విషయంలో సమగ్రమైన దర్యాప్తు కావాలని కోరుతున్నారు. ప్రభుత్వం దీనికి ఎప్పుడూ వెనకాడదు. మెరుగైన విద్యుత్ సరఫరా కోసం చేసిన పనులలో ఎటువంటి అవకతవకలు ఉండకూడదనే నిర్ణయంతో ఫీల్డు ఇంజనీర్లు, క్వాలిటీ కంట్రోల్ విభాగం ఉంది. ఇది కాకుండా స్పెషల్ ఐజి ర్యాంక్ ఆఫీసర్లతో ఏపిట్రాన్స్‌కోలో ఒక విభాగం ఉన్నది. దానిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపించి నివేదికను అందచేయడం జరుగుతుంది. మాకేమీ ఇబ్బంది లేదు.

10.50am

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పినందుకు కృతజ్ఞతలు చెబుతున్నాను. సబ్ కాంట్రాక్టుకు పనులు ఇచ్చారా, లేదా? సబ్ కాంట్రాక్టులకు ఇవ్వడం వలన పనులలో నాణ్యత లోపించిన మాట వాస్తవమా, కాదా? బీహారీలు పనులు చేస్తున్నారా, లేదా? 33/11 కెవి పనులలో బ్యాండేజ్ కూడా కట్టడంలేదు. ఒక మంచి పని చేయకపోగా ఉన్నవి పక్కన పడేస్తున్నారు. కొన్ని ఏరియాలలో కరెంట్‌లేని పరిస్థితి ఉంది. దానిని మంత్రిగారు, ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని గుర్తు చేస్తున్నాను. ఈ విషయంలో సమగ్రమైన దర్యాప్తు జరిపి, లోపాలుంటే చర్యలు తీసుకోండి. డీవియేషన్ ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోండి. That is only my concern.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య ( నెల్లూరు ) : అధ్యక్షా, సబ్ కాంట్రాక్టర్ సిస్టమ్‌ను అవాయిడ్ చేయడానికి ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నారా? టెండరు పొందిన కాంట్రాక్టరు మాత్రమే పనులు చేయవలసి ఉండగా వారు సబ్ కాంట్రాక్టర్లకు ఇస్తున్నారు. వారు ఎక్కువ లాభం సంపాదించుకోవడానికి చూస్తున్నారు. లాభం లేకుండా ఎవరూ పనులు చేయరు. ప్రతి కాంట్రాక్టరు సబ్ కాంట్రాక్టుకు ఇవ్వడం, ఆ సబ్ కాంట్రాక్టరు సబ్ సబ్ కాంట్రాక్టుకు ఇవ్వడం, ముగ్గురూ కలిసి ఆదాయం పొందడానికి చూస్తుండడంతో పనులలో క్వాలిటీ పూర్తిగా దెబ్బ తింటున్నది. ఎవరైతే టెండర్‌ద్వారా కాంట్రాక్టు పొందారో, వారే పనులు చేస్తారా, లేదా అనే విషయం చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఒప్పందాలలో సబ్ కాంట్రాక్టు విధానం కూడా ఉంది. సబ్ కాంట్రాక్టరు పనులు చేసినా, కాంట్రాక్టరు పనులు చేసినా గానీ టెండర్ పిలిచిన శాఖకు అనగా ఇక్కడ ట్రాన్స్‌కోకు తప్పనిసరిగా తెలియజేయాల్సిన అవసరముంది ఒప్పందం మేరకే ఈ పనులు జరుగుతాయి. పనులు ఎవరు

చేసినా క్వాలిఫైడ్ పర్సన్స్ ద్వారా పనిని నిర్దేశించిన ప్రకారం మాత్రమే చేయడానికి ప్రభుత్వం అనుమతిస్తుంది. పనులు ఎవరు చేయాలనేది కాదు. ప్రభుత్వం రూపొందించిన విధానాలలోనే సబ్ కాంట్రాక్టు విధానం కూడా ఉంది. కానీ ముగ్గురు, నలుగురు చేసేందుకు అవకాశం లేదు. ఎవరైతే ఒరిజినల్ కాంట్రాక్టరు ఉన్నారో వారు మాత్రమే సబ్ కాంట్రాక్టుకు ఇవ్వడానికి అవకాశముందని మీద్వారా తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: At the request of the Hon'ble Member, L.C.Q. No. 5078 (37) is postponed.

<u>కడప జిల్లాలో గొట్టిమాను కోన, వేగేటి కోన, చాకలిరేవు కోన రిజర్వాయర్లు పూర్తి చేయుట</u>

LCQ No. 5270 (38)

SRI B. CHANGAL RAYUDU

Will the Minister for Minor Irrigation Department be pleased to state:

a) Whether it is a fact that Gottimanukona reservoir, Vegetikona reservoir and Chakalirevukona reservoirs were taken up long back in Koduru Assembly Constituency of Y.S.R. Kadapa.

b) If so, the time by which those reservoirs will be completed?

SRI T.G. VENKATESH (MINISTER FOR IRRIGATION & CAD (IW) DEPARTMENT):

a) Yes Sir.

b) The formation of Vegetikona, Chakalirevukona and Gottimanukona reservoirs was completed in 1988, 1992 and respectively. However the designed ayacut has not materialized due to various reasons. In case of Vegetikona and Chakalirevukona unexpected seepage has reduced the storage period to less than the minimum required for raising of crops. In case of Gottimanukona under the right canal 500 acres out of 682 acres ayacut is being irrigated. The sluice for left canal was relocated. This needs to be connected to the canal by excavating a 30 meter channel. The problems are being sorted and design solutions will be worked out.

శ్రీ బి.చెంగల్రాయుడు (కడప ) : అధ్యక్షా, వాగేటికోన కంప్లీట్ అయిందని మంత్రిగారు చెబుతున్నారు. What is the difference between completion and commencement, let House know this meaning. ఎపుడో కంప్లీట్ అయింది కానీ కమెన్స్ కాలేదంటే ఎలా? ఆ ప్రాజెక్టు 1978లో కంప్లీట్ అయింది, 1992 లో కంప్లీట్ అయింది, 1998లో కంప్లీట్ అయింది. కానీ ఇపుడు మనం 2011లో ఉన్నాం. కానీ

ఇంతవరకు కమెన్స్ కాలేదు. ఈ మూడింటినుంచి ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదు. వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఎప్పటిలోగా కమెన్స్ చేస్తారు? ఎపుడు కమెన్స్ చేసేది ఈ సభకు అస్యూరెన్స్ ఇవ్వవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నా. 35 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఆ ప్రాజెక్టులనుంచి ఇప్పటివరకు ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదు. నేను 6వ తరగతిలో ఉండగా వాగేటికోన, చాకలిరేవుకోన, గొట్టిమానుకోన రిజర్వాయర్ల నిర్మాణం గురించి గోడలమీద రాసుకున్నాను. వాటిని వెంటనే టేకప్ చేయాలి. అపుడు ఎపుడో టేకప్ చేశారు కానీ ఇంతవరకు కంప్లీట్ కాలేదు, కమెన్స్ చేయలేదు.

ఇంకొకటి, భారత ప్రభుత్వం ఇచ్చిన నిధులు కూడా మనం సక్రమంగా వినియోగించుకోవడంలేదు. ఎఐబిపి కింద భారత ప్రభుత్వం నుంచి వచ్చిన డబ్బులను మనం ఖర్చు చేయకుండా పక్కన పెడుతున్నారు. భారత ప్రభుత్వం ఇప్పటికే రూ.128 కోట్లు రిలీజ్ చేసింది. రూ.280 కోట్లు ఇంకా రావలసి ఉంది. భారత ప్రభుత్వం 90 శాతం నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. కానీ మన రాష్ట్రం ఆ నిధులను తెచ్చుకొనేందుకు వీలులేని పరిస్థితి ఏర్పడింది. అవి ఎప్పటిలోగా తెప్పిస్తారు? ఆ నిధులు తీసుకరావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మంత్రిగారు పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మాట్లాడుతూ, రాయలుగారు చెరువులు తవ్వించి ఆయకట్టును తీసుకొచ్చారు, చెరువుల సాగుమీద తనకు కూడా పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఈ సందర్భంగా ఒక మాట చెప్పదలచుకున్నాను. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అకౌంట్లు ఉన్నట్లుగా రాష్ట్రంలోని ఒక్కొక్క చెరువుకు ఒక్కో అకౌంట్ ఓపెన్ చేయాలని కోరుతున్నాను. ఒక చెరువుకింద 200 ఎకరాలు సాగు అవుతుంటే దానికోసం నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. కాంట్రాక్టర్లు పొద్దున 5 గంటలకు ఇరిగేషన్ ఆఫీసుల దగ్గర ఉంటున్నారు. ప్రభుత్వం వెంటనే ఒక్కో చెరువుకు ఒక్కో అకౌంట్ లెక్కన రాష్ట్రంలోని 72,000 చెరువులకు సెపరేట్‌గా బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేసి ఏ చెరువుకు ఏ సంవత్సరం ఎంత మొత్తం ఖర్చు పెట్టారో ఆ వివరాలను తప్పనిసరిగా ఆ అకౌంట్‌లో రాసినచో బాగుంటుంది కావున ఆ దిశలో ఆదేశాలు ఇవ్వవలసిందిగా మంత్రిగారిని సభద్వారా, మీద్వారా కోరుతున్నాను. ఎప్పటిలోగా ఆ మూడు ప్రాజెక్టులను పూర్తి చేస్తారో సభకు హామీ ఇవ్వవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.జి.వెంకటేశ్ ( కర్నూలు ) ః అధ్యక్షా, గౌరవసభ్యులు ఆవేదన నిజమే సార్. 30 సంవత్సరాల కిందటే కొన్ని ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా వాగేటికోన ప్రాజెక్టుతోబాటు మిగిలిన రెండు ప్రాజెక్టులనుంచి ఇంతవరకు కల్టివేషన్ జరగలేదన్నారు. ఆ మూడింటిలో ఒక ప్రాజెక్టులో 921 ఎకరాలకు గాను 500 ఎకరాలు సాగులోకి వచ్చింది. 1999లో 510 ఎకరాలు, 1999-2000లో 400 ఎకరాలు సాగులోకి వచ్చింది. 2009-10లో వర్షాభావం ఉన్నందువల్ల సాగు కాలేదు. ఆ ప్రాజెక్టు కింద 900 ఎకరాలు పూర్తిగా సాగు చేసేందుకు అవకాశాలున్నాయి. కొండచెరియలు పడడంవల్ల కాలువలు ఉపయోగానికి అనువుగా లేవు. ఆ కాలువల మరమ్మతులు చేయించేందుకు 127 లక్షలు కేటాయించాం. బైపాస్ రోడ్డు లాగా బైపాస్ కెనాల్ పూర్తి చేసే కార్యక్రమం త్వరలోనే పూర్తి అవుతుంది. ఇంతకు ముందు గౌరవసభ్యులు మాట్లాడుతూ, మహారాజులలగా చెరువులు నిర్మిస్తామని చెప్పానని చెప్పారు. నేను మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరవాత బడ్జెట్ లేకపోవడంతో వీలు కాలేదు. అంతకు ముందే శాఖకు కేటాయించిన బడ్జెట్ అయిపోయింది. సభ్యులు

అడిగినట్లుగా రూ.127 లక్షలు నాబార్డు కింద తీసుకొని కొత్త బడ్జెట్‌లో ఇన్‌క్లూడ్ చేస్తామని చెబుతున్నాను. వాగేటికోన రిజర్వాయర్ కూడా 20 సంవత్సరాల క్రితమే పూర్తి కావడం జరిగింది. కానీ ఆపరేషన్ సక్సెస్, బట్ పేషెంట్ డైడ్ లాగా వాగేటికోన, చాకలిరేవుకోన రిజర్వాయర్లు పూర్తి అయ్యాయి కాని ఒక్క ఎకరా కూడా సాగుచేసిన దాఖలాలు లేవు. కానీ వాటి నిర్మాణానికి చాలా మొత్తం ఖర్చు పెట్టడం జరిగింది. ఆ ప్రాజెక్టులో సీపేజి ఉందని ఇంజనీర్లు చెబుతున్నారు. ఆ విషయంలో గౌరవసభ్యుల సహకారం కూడా తీసుకుంటాం. సీపేజ్‌ని నివారించేందుకు కొత్త టెక్నాలజీని ఉపయోగించుకొని రెండు ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అవకాశముంది. ఒక్కొక్క ప్రాజెక్టు నిర్మాణం అక్కడ నేల స్వభావాన్ని బట్టి ఉంటుంది. అక్కడ నేల సీపేజ్‌కు కారణమైందా అని ఇన్వెస్టిగేషన్ చేయవలసి ఉంది. కానీ సీపేజి వల్ల చుట్టుపక్కల ప్రాంతంలోని బావులు, బోరుబావులు రీఛార్జి అయ్యాయని ఇటీవల నిర్వహించిన సమీక్షలో తెలిసింది. కాబట్టి సభ్యుల సహకారం కూడా తీసుకొని ఆ ప్రాజెక్టులలో సీపేజ్ వల్ల గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ అయి ఉంటే, ఆ సీపేజ్‌ను అలాగే ఉండనిచ్చి కల్టివేట్ చేసే అవకాశాలుంటే అది కూడా చేస్తాం. సంబంధిత ఇంజనీర్లు వెరిఫై చేసి సీపేజ్ వల్ల లాభం లేదు, దీనిని రెక్టిఫై చేయాలంటే దానిని కూడా నాబార్డ్ కింద కొత్త బడ్జెట్‌లో తీసుకొంటామని సభకు హామీ ఇస్తున్నాను.

శ్రీ బి.చెంగల్రాయుడుః అధ్యక్షా, సబ్జెక్ట్ డీవియేట్ అయింది. సీపేజ్‌ను అరెస్ట్ చేసేందుకు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ ఇప్పటికే ప్రాజెక్టులను సందర్శించి సీపేజ్‌ను అరెస్ట్ చేయాలని వారి అభిప్రాయాన్ని ఇచ్చారు. 50% of seepage has been arrested in Chakalirevukona, where as no bit of action has been taken up in Vagetikona. ఈ రెండింటిలో కూడా సీపేజ్‌ను అరెస్ట్ చేసి ఇరిగేట్ చేస్తే కాలువల్లో నీరు పారుతుంటే ఆటోమేటిక్‌గా గ్రౌండ్ వాటర్ తప్పనిసరిగా పెరుగుతుంది. కావున దయచేసి సీపేజ్‌ను అరెస్ట్ చేసే ప్రయత్నం గట్టిగా చేసి పొలాలకు డైరక్ట్‌గా నీరు ఇవ్వాలని కోరుతున్నాను. ఇన్‌డైరక్ట్ ఇరిగేషన్‌ద్వారా లాంగ్ రన్‌లో ప్రయోజనాలుంటాయి. కానీ ఇమ్మిడియట్‌గా ఉపయోగపడే విధంగా చూడాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఆ ప్రాజెక్టులను1966లో టేకప్ చేశారు.

(బెల్)

అధ్యక్షా, ఎక్కువ టైం తీసుకోకుండా తప్పనిసరిగా ఆరు నెలలు లేదా సంవత్సర కాలంలో పని ప్రారంభిస్తామని సభకు హామీ ఇవ్వవలసిందిగా నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.జి. వెంకటేశ్ః అధ్యక్షా, తప్పకుండా ఈ రెండు ప్రాజెక్టులు అంటే మొదటి ప్రాజెక్టు, ఈ రెండు ప్రాజెక్టులు కలుపుకుని మొత్తం మూడు ప్రాజెక్టులు తప్పకుండా టేకప్ చేస్తామని మరోసారి హామీ ఇస్తున్నాను.

ఉ.11.00

## జలయజ్ఞం ద్వారా చేపట్టిన ప్రాజెక్టులు

ప్రశ్న నెం.(39) 5088

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్, అరికల నర్సారెడ్డి, పువ్వాడ నాగేశ్వరరావు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) పూర్తయిన ప్రాజెక్టుల సంఖ్య ఎంత, జలయజ్ఞం కార్యక్రమం క్రింద అందించిన నీటి పరిమాణమెంత, మిగిలిన ప్రాజెక్టులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు;

ఆ) ప్రి–క్లోజర్‌ను అమలుపరిచే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

ఇ) జలయజ్ఞం ఒప్పందాలలో లోపాల మూలంగా కాంట్రాక్టర్లకు అనుచిత ప్రయోజనం చేకూరిన విషయం వాస్తవమేనా, అయితే, ఆ వివరాలేమిటి, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి;

ఈ)మహారాష్ట్ర ప్రభుత్వంచే ప్రాజెక్టుల నిర్మాణం, కృష్ణా జలాల ట్రిబ్యునల్ తీర్పు మూలంగా ఏవైనా ప్రాజెక్టులకు కృష్ణా, గోదావరి జలాలను సరఫరా చేయడంలో ఏదైనా ఆటంకం ఏర్పడిందా, అయితే, ఆ వివరాలేమిటి?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రివర్యులు (శ్రీ పి. సుదర్శన్‌రెడ్డి)

అ) జలయజ్ఞం క్రింద ఇప్పటివరకు 12 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడమయింది. ఈ 12 ప్రాజెక్టులలో కల్పించిన మొత్తం సాగునీటి సామర్థ్యం ద్వారా 1.31 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 1.89 లక్షల ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టు, 21 కొనసాగుతున్న ప్రాజెక్టులలో 13.60 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 1.98 లక్షల ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టు విస్తీర్ణంలో పాక్షిక సాగునీటి సామర్థ్యాన్ని కల్పించడమయింది. అంతేకాక, రాష్ట్ర ప్రభుత్వం 2013 ఖరీఫ్ నాటికి పూర్తి కావలసిన 43 ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిచ్చింది.

ఆ) లేదండీ.

ఇ) లేదండీ.

ఈ) అవునండీ. మహారాష్ట్ర ప్రభుత్వంచే బాబ్లి, గోదావరి నదీ ఎగువ ప్రవాహాలపై 15 ఇతర బ్యారేజీల నిర్మాణం వల్ల శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రవాహానికి ప్రభావం కలుగుతుంది. కృష్ణానదిపై వున్న ఎస్ఎల్‌బిసి, కల్వకుర్తి, నెట్టెంపాడు, హంద్రీ నీవా సుజల స్రవంతి, గాలేరు నగరి సుజల స్రవంతి, వెలిగొండ ప్రాజెక్టులు, కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ నివేదిక ప్రభావానికి గురికావచ్చు.

అయితే అధ్యక్షా.. బాబ్లీగాని, కృష్ణా గాని కోర్టు పరిధిలో వున్నందున, వాటి పైన డిస్కషన్ చేయకుండా జలయజ్ఞంపైనే డిస్కషన్ చేస్తే బాగుంటుందని నా మనవి.

మిస్టర్ ఛైర్మన్ః వారిచ్చిన సజెషన్ బాగానే వుందనుకుంటానండీ. జలయజ్ఞం ఆల్‌రెడీ వుంది కదా.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా.. షార్ట్ డిస్కషన్ అని వ్రాసుకుంటున్నాము గాని, చర్చ మాత్రం జరగడం లేదు. మూడు రోజులైంది. ఫీజు రీఇంబర్స్‌మెంట్ గురించి షార్ట్ డిస్కషన్ వస్తుందనుకున్నాము. అది జరగలేదు. కాబట్టి, దానికి ఒక సిస్టమంటూ మీరు అడాప్ట్ చేస్తే తప్ప సాధ్యం కాదు. బిజినెస్‌లో వ్రాసుకోవడం తప్ప చర్చ మాత్రం జరగడం లేదు.

సార్, సుమారు 58 వేల కోట్లు జలయజ్ఞం మీద ఖర్చుబెట్టారు. ఇవాళ ఈ బాబ్లీ ప్రాజెక్టు వల్ల గాని, కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ వల్ల గాని చాలా ప్రాజెక్టులు నష్టపోతున్నాయి. అవి ఏమౌతున్నాయో తెలియని పరిస్థితి వుంది. కేవలం కృష్ణావాటర్ డిస్ప్యూట్స్ వల్ల గాని, బాబ్లీ వల్ల గాని ఇంతవరకు ఎన్ని ఎకరాల ఆయకట్టు దెబ్బతింటుందనే వివరాలేమన్నా మంత్రి గారు చెబుతారా? అని అడుగుతున్నాను. అదేవిధంగా 43 ప్రాజెక్టులను 2013 కల్లా కంప్లీట్ చేయడానికి ప్రయారిటీ క్రింద పెట్టామన్నారు. ఇది సాధ్యమా? తరువాత, క్రిందటి సెషన్‌లోనే మంత్రి డా.పొన్నాల లక్ష్మయ్య గారిని కూడా మేము అడిగాము. ఆయన ప్రాజెక్ట్స్ ప్రయారిటైజేషన్ చేశామని చెప్పారు. సరే లిస్ట్ ఇవ్వండని అడిగితే, ఆ లిస్టు రేపే మీకు ఇస్తామని అన్నారు. ఆ రేపు ఇవాళ్టి వరకు రాలేదు. ఇందులో సీక్రెసీ ఏముందండీ! మీరు ఏం ప్రయారిటైజేషన్ చేశారో ఆ ప్రయారిటైజేషన్‌కు సంబంధించిన లిస్టును సర్క్యులేట్ చేస్తే వచ్చే నష్టమేముంది? ఇందులో ఏమన్నా టాప్ సీక్రెట్ వుందా? ఇందులో రహస్యం ఏముంది? రహస్యం లేదనుకుంటే ఇవాళ క్వశ్చన్స్‌కు మీరు ఆన్సర్స్ ఇచ్చేటప్పుడు దాన్ని కూడా ఇందులో కలిపినట్లయితే బాగుండేది. ఈ 43 ప్రాజెక్టులు ఏవి? ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చవుతుంది? 2013 లోపల కంప్లీట్ చేయడానికి మీరు ఏవిధమైన ప్రణాళికలను సిద్ధం చేశారు, ఏ సంవత్సరం, ఎంత కేటాయించబోతున్నారనే వివరాలను ఏమైనా చెబుతారా? అని అడుగుతున్నాను.

కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ఏవైతే వున్నాయో దాని మీద నష్టపోయేటటువంటి డబ్బు ఎంత? ఇవాళ బాబ్లీ ప్రాజెక్టు వల్ల గాని.. అందులో ఆల్‌రెడీ ఇన్వెస్ట్‌మెంట్ చేశాము. చాలా ప్రాజెక్ట్స్ ఇందులో నష్టపోతాయని మీరు చెప్పారు. ఈ ప్రాజెక్ట్స్ మీద ఎంత నష్టపోయాము? ఇంతవరకు మీరు ఖర్చుపెట్టింది ఎంత? ఇదంతా పూర్తిగా వృధా అయిపోయినటువంటి పరిస్థితులు రావడం జరుగుతుంది. దాన్ని కంటిన్యూ చేయడానికి కాంట్రాక్టర్లు వర్క్ ప్రారంభించేస్తాం, లేదంటే మా పరిస్థితి ఏమిటని అడుగుతున్నారు. వాళ్లను కంటిన్యూ చేయబోతున్నారా, లేదా అంతవరకూ టెర్మినేషన్‌కు దిగబోతున్నారా? ఏవిధమైన చర్యలు తీసుకోబోతున్నారు? దీనికి ఒక సిస్టమంటూ ఏముంది? ఈ జలయజ్ఞం క్రింద ప్రాజెక్టులను పూర్తిగా కంప్లీట్ చేయడానికి గతంలో శాసనమండలి సభలో చర్చ చేసినప్పుడు, లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలుంటేనే తప్ప ఇది సాధ్యం కాదని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అవి కాకుండా నేషనల్ ప్రాజెక్ట్స్ క్రింద ప్రాణహిత-చేవెళ్ల, పోలవరం

ప్రాజెక్టులున్నాయి. నిన్ననే ముఖ్యమంత్రి గారు కూడా చెప్పడం జరిగింది. ఆ ప్రాజెక్టులకు జాతీయహోదా వస్తేనే తప్ప అవి పూర్తి చేసే పరిస్థితి లేదు. మరి వాటిమీద ఇంతవరకు మీరు ఎంత ఖర్చుపెట్టారు? పోనీ అలాగని వూరుకున్నారా! దానిమీద కూడా కొంత ఖర్చుపెట్టారు. తవ్విన కాలువలన్నీ పూడుకుపోయే పరిస్థితులు రావడం జరుగుతోంది. ఆ రెండు ప్రాజెక్టుల మీద ఎంతెంత అమౌంట్ ఖర్చుబెట్టారు? వాటి తాలూకు పనులు ఇవాళ పూర్తిగా డ్యామేజ్ అయిపోయే పరిస్థితులున్నాయా? వాటిని మీరేమన్నా అబ్జర్వ్ చేశారా? అని అడుగుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డిః అధ్యక్షా, సమయం కూడా తక్కువగా వుంది కాబట్టి నేను రెండే విషయాలు అడుగుతాను. మొదటిది ఈ కాంట్రాక్టులకు సంబంధించి ప్రీ క్లోజర్ అమలు ప్రతిపాదన ఏమన్నా వుందా? రెండవది జలయజ్ఞం ఒప్పందాల్లో లోపాలు. సరే ఎల్‌ఓపి గారు అడిగిన విషయాలకు సంబంధించి నేను డీటేల్డుగా పోకుండా మంచిగా జరిగే కార్యక్రమం ఎట్లాగూ జరుగుతుంది. కానీ, పోలవరంలో స్పిల్ వే, ర్యాక్‌ఫిల్ పనులు మధుకాన్ సినో హైడ్రో అనే సంస్థ రూ. 630 కోట్లకు తీసుకుంది. సిఆర్ 18జి అనే సంస్థ రూ.884 కోట్లకు వర్క్స్ తీసుకుంది. బ్లాక్ లిస్టులో పెట్టాల్సిన ఆ సంస్థల్ని... ఈ రోజు ఎంత వరకు వచ్చిందంటే అధ్యక్షా. 582 కోట్ల 24 లక్షల రూపాయలకు ప్రీ-క్లోజర్ అమౌంట్ వుంది. అంటే 2009 లో ఏ సంస్థలైతే లోపభూయిష్టంగా పనులు చేసి, ఇవ్వాళ ఇంత అపవాదుకు కారణమయ్యారో, ఆ సంస్థలకు ప్రీ క్లోజర్ అని ఒక ముద్దుపేరు పెట్టి పనులు ఎందుకివ్వాల్సి వస్తోందని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. ఇలాంటి సంస్థల మీద మీరేం చర్యలు తీసుకున్నారు? నేను గతంలో కూడా చెప్పాను. మళ్లా కూడా మీరు కొన్ని ఒప్పందాల్లో డీవియేట్ అయ్యి, ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా ఒప్పందాలు ఉల్లంఘన చేసిమరీ కొంతమంది కాంట్రాక్టర్లకు అనుచిత ప్రయోజనం చేకూర్చిన మాట వాస్తవమా? అది మీ దృష్టిలో వుందా? ఒకవేళ లేకపోతే మీకు నేను ఇన్ఫర్మేషన్ ఇస్తాను. ముందు ఈ రెండు సంస్థలకు, బ్లాక్‌లిస్టులో పెట్టాల్సిన సంస్థలకు మీరు ప్రీ క్లోజర్ చేసి, రూ.582 కోట్ల 24 లక్షలు మధుకాన్ సంస్థకు, సిఆర్ 18జి సంస్థకు ఎందుకిస్తున్నారు? ఈ రెండు సంస్థల మీద తీసుకున్న చర్యలేమిటని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పి.సుదర్శన్‌రెడ్డిః అధ్యక్షా, మొట్టమొదట కృష్ణా వాటర్ పైన గాని, బాబ్లీ వాటర్ పైన గాని ఏదైతే మనకు ప్రక్క రాష్ట్రాల నుండి వాటర్ డిస్ప్యూట్స్ నడుస్తున్నాయో, వాటిని దృష్టిలో పెట్టుకుని మనం సుప్రీంకోర్టుకు పోయాము. అదేవిధంగా కృష్ణా వాటర్ గురించి మొన్ననే డిసెంబర్, 30 వ తారీకున ఏదైతే జడ్జిమెంట్ వచ్చిందో, దాన్ని దృష్టిలో పెట్టుకుని మనకు 90 రోజులు సమయమిచ్చారు. వీరభద్రరావు గారు ఏవైతే ప్రశ్నలు అడిగారో దానికి జవాబుగా చెబుతున్నాను. ఆ విలేజెస్‌కు, ఆ డిస్ట్రిక్ట్స్‌కు ప్రాబ్లం రాకుండా మనమందరం కలిసి మొన్ననే, ముఖ్యమంత్రి గారు కూడా అందరు మేథావులను, ఇంజనీర్లను పిలిపించి జడ్జిమెంటు వచ్చిన మూడు రోజుల్లోనే ఒక మీటింగ్ పెట్టారు. ఆ తరువాత ప్రెస్‌లో అడ్వర్టయిజ్‌మెంట్లు ఇచ్చి, ఎవరైతే మేథావులున్నారో, రిటైరైన చీఫ్ ఇంజనీర్లున్నారో మీ సలహాలు మేము తీసుకుంటామని ప్రకటిస్తే, సుమారు యాభై మంది ముందుకు వచ్చారు. కనీసం ఆరు, ఏడు గంటలపాటు వారితో మీటింగ్ పెట్టాము. అన్ని పార్టీలతో కూడా ముఖ్యమంత్రి గారి సమక్షంలో మూడున్నర గంటలపాటు ఈ కృష్ణా వాటర్ గురించి డిస్కషన్స్ కూడా చేశాము.

ఉ.11.10

బాబ్లీ వల్ల కానీ, కృష్ణా జలాలకు సంబంధించి కానీ, ప్రక్క రాష్ట్రాల నుంచి ఎటువంటి ఇబ్బందిని మనం ఎదుర్కొంటామో దానిని దృష్టిలో పెట్టుకుని మనం సుప్రీం కోర్టుకు వెళ్ళాము అధ్యక్షా! అదే విధంగా కృష్ణా జలాల గురించి డిసెంబర్ 30తేదీన తీర్పు వెలువడింది. ఆ తీర్పుపై అప్పీల్‌కు మనకు 90 రోజుల గడువు ఇచ్చారు. కృష్ణా జలాల ప్రభావం వల్ల సంబంధిత గ్రామాలకు, జిల్లాలకు ఎక్కడా ఇబ్బంది రాకుండా చూడాలని శ్రీ దాడి వీరభద్రరావుగారు కూడా కోరారు. ఈ గ్రామాలు, జిల్లాలకు ఎటువంటి ఇబ్బంది కలుగకూడదనే ఉద్దేశ్యంతో తీర్పు వెలువడిన మూడు రోజులకు ముఖ్యమంత్రిగారు కూడ మేధావులతో, సాంకేతిక నిపుణలతో ఒక సమావేశం నిర్వహించారు. ఆ తరువాత మేధావులను, పదవీ విరమణ పొందిన చీఫ్ ఇంజనీర్స్‌ను వారి సలహాలు, సూచనలు కోరుతూ ఒక ప్రెస్‌లో ప్రకటన కూడా ఇచ్చాము. ఒక యాభై మంది వరకు వారి సలహాలు, సూచనలతో వచ్చారు. వారితో కూడా ఒక 6, 7 గంటలపాటు సమావేశం నిర్వహించి వారి సూచనలు తీసుకోవడం జరిగింది. అలాగే అన్ని పార్టీలలోని ప్రముఖులతో కలిసి ముఖ్యమంత్రిగారు, నేను కలిసి సుమారు మూడున్నర గంటలపాటు కృష్ణాజలాల గురించి చర్చించాము. తప్పనిసరిగా-ఈ కృష్ణా జలాల బాధ్యత మనందరి మీద ఉంది కాబట్టి మార్చి 30తేదీతో 90 రోజుల గడువు పూర్తి అవుతుంది కనుక ఆలోపే ఈ విషయం మీద చర్చించి సలహాలు, సూచనలు తీసుకుంటే బాగుంటుందనే ఉద్దేశ్యంతో చర్చించడం జరుగుతోంది. తప్పనిసరిగా మీ అందరి సలహాలు, అదే విధంగా లాయర్స్ సలహాలు తీసుకుని సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకుంటాము. చంద్రబాబునాయుడుగారు కూడా ఒక లాయర్‌ను పెట్టమంటే ఏర్పాట్లు కూడా చేశాము. ఎవరు ఏ సూచనలు ఇస్తే తప్పనిసరిగా వాటికి సంబంధించి లాయర్లు, మనందరం కూర్చుని ఈ విధంగా వారి ఫైల్స్ ఏవైతే ఉంటాయో వాటిని పరిధిలోకి తీసుకొని, ఆ లాయర్లతో కూడా కలిసి కోర్టు దృష్టికి తీసుకెళ్ళడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి (రంగారెడ్డి ) : ప్రీ క్లోజర్ చేయాల్సిన అవసరం ఏమి వచ్చింది ?

శ్రీ పి.సుదర్శన్ రెడ్డి: పోలవరం ప్రాజెక్ట్ పైన కీ.శే వై.యస్ రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్న ఉద్దేశ్యంతో వారు ఉన్నారు కాబట్టి బేసిక్‌లో, డ్యామ్‌లో పనిచేసే రెండు కంపెనీల వాళ్ళు త్వరగా పూర్తి చేయలేరనే ఉద్దేశ్యంతో వాళ్ళని ప్రీ క్లోజర్స్‌లో క్యాన్సిల్ చేయడం జరిగింది. అంతే తప్ప వేరే ప్రాజెక్ట్స్ ఎక్కడా కూడా ప్రీ క్లోజర్ చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు అధ్యక్షా !

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి : అధ్యక్షా 588 కోట్లు ఇస్తున్నారా ? లేదా? అసలు ఇవ్వడం ఎందుకు? ఇపిసి సిస్టమ్‌లో ఫ్రీ జోన్‌గానే ఉందా లేదా ఉంటే 588కోట్లు ఎందుకు వాళ్ళు అడుగుతున్నారు? ఇవ్వడం ఎందుకు? అడిగితే ఇంత మొత్తం ఇస్తున్నారా? లేకపోతే ఎంత మొత్తం ఇస్తున్నారు.

శ్రీ పి.సుదర్శన్ రెడ్డి: ప్రీ క్లోజర్ అనేది లేకుండా వాళ్ళకు టెండర్స్ ఏదైతే న్యాయ పరంగా లేదని, అడ్డంకులు తొలగించిన తరువాత ఒక కంపెనీ అక్కడ ప్రాజెక్ట్ పెట్టడానికి సౌకర్యాలు, వసతులు చేసుకున్నారు దానిని దృష్టిలో పెట్టుకొని ఒక కంపెనీకి 8 కోట్లు, ఇంకొక కంపెనీకి 12 కోట్లు ఇచ్చి క్లోజ్ చేస్తున్నాము.

మన ఆంధ్రప్రదేశ్‌లో జలయజ్ఞం స్టార్ట్ చేశాము దానిని ఈ రోజు భారీ, మధ్య తరహా ప్రాజెక్టులు, వరద కాలువలు, ఆధునీకరణ వంటివి అన్ని ప్రాజెక్ట్‌లు తీసుకొని ఈ రోజు వరకు 12 ప్రాజెక్ట్‌లు పూర్తి చేశాము. 1,31,000 ఎకరాలకు ఆయకట్టు ఉంటే పాత ఆయకట్టుకు 1,89,000 ఎకరాలు ఉన్నాయి. అదే విధంగా ఈ 20 ప్రాజెక్ట్స్ పూర్తి చేయాలని అనుకుంటున్నామో దానిలో కూడా ఈ రోజు వరకు 13,60,000 ఎకరాలకు నీళ్ళు ఇస్తూ అదే విధంగా సుస్థిరత1,97,596 ఎకరాల పాత ఆయకట్టుకు కూడా నీళ్ళు ఇవ్వడం జరుగుతోంది. తప్పనిసరిగా ఎక్కువ శాతం పనులు పూర్తి అయిన, అంటే జూన్ వరకు పనులు పూర్తి చేసుకునే కొన్ని ప్రాజెక్ట్స్ చూసుకుంటే 43 ప్రాజెక్ట్స్ ప్రయారిటీగా కేటాయిస్తాము. ఈ 43 ప్రాజెక్ట్స్ నుంచి ఒక 20 ప్రాజెక్ట్స్ జూన్ వరకు కేవలం 900 కోట్లతో పూర్తి చేసుకోవడానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ 900కోట్లతో ఈ ప్రాజెక్ట్స్‌కు నీళ్ళు ఇచ్చుకుంటూ వేరే ప్రాజెక్ట్స్‌ను కూడా పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

MR. CHAIRMAN: Now time is up. The House is adjourned to meet again at 11.40 AM for presentation of budget at 11.43 AM.

(The House adjourned at 11.15 AM for tea break)

11.40 A.M.

**(After tea break, the House re-assembled at 11.40 a.m.
With the Hon'ble Chairman in the Chair)**

## PAPERS LAID ON THE TABLE

MR. CHAIRMAN: All the Papers are deemed to have been laid on the Table:

1. A copy in each of the 37th, 38th and 39th Annual Reports of the Andhra Pradesh Trade Promotion Corporation Limited for the years 2006-2007, 2007-2008 and 2008-2009, as required under Section 619-A (3) of the Companies Act, 1956.

2. A copy in each of the Annual Audit Reports along with Audited Annual Accounts of the Tirupathi Urban Development Authority for the years 2002-2003, 2003-2004, 2004-2005, 2005-2006 and 2006-2007, as required under Section 24 (4) of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975, along with the reasons for delay.

**PRESENTATION OF ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2011-2012**

MR. CHAIRMAN: On behalf of the Hon'ble Minister for Finance, Sri Dharmana Prasad Rao, Hon'ble Minister for Roads & Buildings will present the Annual Financial Statement (Budget) for 2011-2012.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః గౌరవనీయ అధ్యక్షా...

మిస్టర్ ఛైర్మన్ ః మీ ప్రెజెంటేషన్ ఎన్నోసారి...

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః మీరు మూడవసారి అనుమతించినటువంటిది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారి తరఫున కౌన్సిల్‌లో ఈ ప్రసంగం చేసేటటువంటి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు. 2011-12 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బడ్జెట్‌ను సమర్పిస్తున్నాను. నా అంటే, ఆనం రామనారాయణరెడ్డిగారు అంటున్నారు...

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again at 10.00 a.m. on Friday, the 25th day of February, 2011.

(The House then adjourned at 12.32 p.m. to meet again at 10.00 a.m. on Friday, the 25th day of February, 2011.)